పర్మిషన్ లేకుండా ఎవరూ ఆ బిల్డింగ్ వెళ్ళడానికిగానీ, రావడానికిగానీ వీల్లేదు.

ప్రస్తుతం.........

ఆ బిల్డింగ్‌లోని స్విమ్మింగ్‌పూల్లో అరగంటనుంచి ఈదులాడుతోంది  నిశాంత.

"వచ్చెయ్ బేబీ! స్విమ్మింగ్ టైమైపోయింది.   నీ కోసం టీచర్ వెయిట్ చేస్తోంది.....రా..." ఒడ్డున నిలబడి ఆయా ఎలిజబెత్ అరుస్తోంది.

విసుక్కుంటూ ఒడ్డుకొచ్చింది నిశాంత.

"నువ్వెప్పుడూ ఇంతే ...........ఇదుకోనివ్వవ్......ఆడుకోనివ్వవే..........

ఇప్పుడు.......నేనా ఇంగ్లీషు నేర్చుకోపోతే ఏం?" టర్కీటవల్తో తన వంటిని తుడుస్తున్న ఎలిజబెత్‌వైపు చూస్తూ అంది నిశాంత అసహనంగా.

"షెడ్యూలు ప్రకారం నీ చేత పనులు చేయించడం ఇట్స్ మై డ్యూటీ.......అదే జాబ్" నవ్వుతూ నైటీ తొడుగుతూ అంది ఎలిజబెత్.

"అయితే నీ జాబ్కి టూ డేస్ లీవ్ పెట్టు"

"నాకు లీవ్స్ వుండవు బేబీ!" లోనికి తీసికెళ్తూ అంది ఎలిజబెత్.

అప్పటికే నిశాంతకోసం హాల్లో కూర్చుని ఎదురుచూస్తోంది ఇంగ్లీష్ టీచర్.

"గుడ్ ఈవెనింగ్ టీచర్!" విష్ చేసింది నిశాంత.

"యూ ఆర్ ఫైవ్ మినిట్స్ లేట్" ఇంగ్లీష్ టీచర్ అంది.

"నో మేడమ్ .........యువర్ టైమీజ్ రాంగ్ .......అయామ్ ఆల్వేస్ పంక్చువల్........సీ మై వాచ్........" చేతి వాచీని టీచర్‌కి చూపించింది నిశాంత.

కరెక్టుగా అయిదు గంటలైంది

"సారీ బేబీ!" తన చేతి వాచీలోని ముల్లును వెనక్కి తిప్పుకుంటూ అంది ఇంగ్లీష్ టీచర్.

** ** ** ** **

"కృపానంద దేశ్‌ముఖ్ సిటీలోనే వున్నారు కదూ" అడిగాడూ అచ్యుతముని.

"అవును" వెంటనే జవాబిచ్చాడు.  జనమేజయరావు.

తలపంకించాడు సాలోచనగా అచ్యుతముని.

"నిశాంత ఎలా వుంది?"  సడన్‌గా అడిగాడు అచ్యుత్‌ముని.

"ఆ పిల్లను మీరిప్పుడు చూస్తే ఒశ్చర్యపోతారు" చెప్పడు జనమే జయరావు.

"ఇంతవరకూ ఆమెను బయటకు పంపించలేదు కదూ?"

"ఎస్ సర్......"

"రేపట్నించీ నిశాంత ఉదయం ఆరు, ఏడుగంటల మధ్య జుహూబీచ్‌లో జాగింగ్‌కు వెళ్తుంది" ఆర్డర్ జారీ చేశాడు అచ్యుతముని.

ఎందుకని ఎదురుప్రశ్న వేయలేదు జనమేజయరావు.

*    *    *    *    *    *    *    *    *

సరిగ్గా ఉదయం ఆరుగంటలు.

జుహూ బీచ్ చల్లగా, ప్రశాంతగా వుంది. సముద్రం ప్రశాంతంగా, నీలాకాశంగా వుంది.

విశాల్లమైన బీచ్ సిమెంట్ రోడ్డు మీద అరవై కిలోమీటర్ల స్పీడుతో ఓ మారుతీ జిప్సీ వ్యాన్ దూసుకుపోతోంది.

ఆ వ్యాన్.......

ఆ వ్యాన్ డ్రైవింగ్ సీట్లో దేశ్‌ముఖ్ కూర్చున్నాడు. స్నఫ్ కలర్ టీషర్ట్, నిక్కర్, కళ్ళజోడు, స్పోర్ట్స్ షూస్........

సడన్‌గా ఆగింది వ్యాన్. వ్యాన్‌లోంచి దిగిన అరవై రెండేళ్ళ దేశ్‌ముఖ్ రోడ్డుమీద నుంచి, సముద్రపు ఒడ్డున వున్న ఇసకలోకి నడవటం ప్రారంభించాడు.

మరో రెండు నిమిషాల తర్వాత........

వ్యాన్ వెనకకొచ్చి ఆగింది సిమెంట్ కలర్ జీప్.

జీప్‌లోంచి నలుగురు సాయుధులైన బాడీగార్డులు దిగారు.

ఇరవై అడుగులు దూరం వరకూ నడిచి వెళ్ళిన దేశ్‌ముఖ్ నెమ్మదిగా పరిగెత్తడం ప్రారంభించాడు.

దూరంగా ఇస్కాన్ కృష్ణదేవాలయంలోంచి భక్తులు మ్రోగిస్తున్న గంటల ధ్వని విచిత్రంగా గాలి తెరల్లో కలిసి ప్రతిధ్వనిస్తోంది.

సముద్రంలోని అలలు ఒకదాని మీద ఒకటి పడి నెమ్మదిగా కదుపుతున్నాయి.

పావుగంట గడిచింది.

తడి ఇసక మీద పరుగెడుతున్న అతను తనకి ఎదురుగా పరిగెత్తుకొస్తున్న నిశాంతను చూసి ఒక్క క్షణం కంగారుపడ్డాడు.

బిజినెస్ రైవల్ గ్రూప్స్..........ఏ రూపంలో ఎక్కడ దెబ్బతీస్తారో తెలీదు. అందుకే దేశ్‌ముఖ్‌లాంటి వ్యక్తులు ఇరవైనాలుగు గంటలూ అప్రమత్తంగా వుంటారు.

ముఖ్యంగా దేశ్‌ముఖ్!

అప్రయత్నంగా అతని చెయ్యి నిక్కర్ పాకెట్లో వున్న పిస్టల్ మీద పడింది.

ఎదురుగా-

వస్తున్న ఆ అమ్మాయి ముఖంలోకి మరోసారి చూశాడతను.

అదే సమయంలో-

అతని ముఖంలోకి ఆ అమ్మాయి చూసింది.

నవ్వింది నిశాంత!

అమాయకమైన ముఖం ఆ ముఖంలో అమాయకమైన నవ్వు ఆగిపోయాడు అతను.

తనను దాటి ముందుకు వెళ్ళిపోతున్న నిశాంత వైపు చూస్తున్నాడాయన.

సముద్రపు ఒడ్డున నిశాంత అస్పష్టంగా కనిపించేటంతవరకూ అలా ఎందుకో చూస్తూ వుండిపోయాడాయను.

ఆమెను మళ్ళీ చూడడానికి ముందుకు పరిగెత్తాడాయన.

నిశాంత కన్పించలేదు.

ఎప్పుడూ బీచ్‌లో అరగంటసేపు మాత్రమే జాగింగ్ చేసే ఆయన మరో పదిహేను నిమిషాల సేపు తన ప్రోగ్రామ్‌ని పెంచడం ఆశ్చర్యంగా వుంది సెక్యూరిటీ గార్డ్సుకి.

సరిగ్గా-

ఆరు నలభై నిమిషాలకు వ్యాన్ ఎక్కి డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడాయన.

అప్పటికే బీచ్ రోడ్డు మీద ట్రాఫిక్ పెరిగింది.

ఎందుకో ఆయన కళ్ళు నిశాంత కోసం వెతికాయి మరోసారి.

* * * * * * * * * *

మర్నాడు.......

సరిగ్గా అయిదు యాభై అయిదు నిమిషాలైంది.

బీచ్ ఒడ్డున ఇసకలో కూర్చుని చుట్టూ చూస్తున్నాడు దేశ్‌ముఖ్.

ఆ అమ్మాయి ఎక్కడా కన్పించలేదు.

ఎందుకో జాగింగ్ చేయాలనిపించలేదు ఆయనకి.

ఆరూపది నిమిషాలు. ఇరవై నిమిషాలు, ముప్పై నిమిషాలు, నలభై నిమిషాలు, నలభై అయిదు నిమిషాలు.

జాగింగ్ వచ్చిన బాస్ ఎందుకలా కూర్చుండిపోయాడో అర్థం కాని సెక్యూరిటీ గార్డులు ఒకరి మొహాలు ఒకరు చూసుకోవడం ప్రారంభించారు.

నెమ్మదిగా లేచి నుంచున్నాడాయన.

కదులుతున్న అలలు, రాత్రి మంచులో తడిసిన మెత్తని ఇసక, అతని కళ్ళు ఆ అమ్మాయిని వెతుకుతున్నాయి.

నెమ్మదిగా వచ్చి వ్యాన్ ఎక్కాడాయన

ఇగ్నీషన్ కీ తిప్పి, గేర్ మార్చబోరూ తలెత్తి చూసిన ఆయనకి రోడ్డు మీద పరుగెత్తి కొస్తున్న నిశాంతను చూడగానే ఏం చేయాలో అర్థం కాలేదు ఒక్కక్షణం.

“హలో... యంగ్‌మేన్... హౌ ఆర్యూ... టుడే ఇయామ్ లేట్ సారీ... సీయూ

టుమారో”

నవ్వుతూ విష్ చేసి ముందుకు పరుగెడుతోంది నిశాంత.

సెక్యూరిటీ గార్డుల వైపు చికాగ్గా చూసి, గేరు మార్చాడాయన.

*          *    *    *    *    *    *    *

మూడో రోజు-

ఉదయం సరిగ్గా ఆరు గంటలు.

సిమెంట్ రోడ్డు మీద వ్యాన్ పరుగెడుతోంది. వ్యాన్‌లో కూర్చున్న దేశ్‌ముఖ్ చూపులు కూడా పరుగెడుతున్నాయి.

“హలో........యంగ్‌మేన్.......హౌ ఆర్యూ” ఆ టీనేజ్ గర్ల్ పిలిపించిన పిలుపుని మరిచిపోలేకపోతున్నాడు ఆయన.

ఇసక దిబ్బ మీద కూర్చుని సముద్రపు అలలు వైపు చూస్తున్న ఆయన-

“హలో........స్మార్ట్......హౌ ఆర్యూ?”

ఆ పిలుపుకి తల పక్కకు తిప్పి చూశాడు. ఎప్పుడొచ్చింది ఏమోచేతికి అందేటంత దూరంలో నిశాంత.

జాగింగ్ డ్రస్‌లో బంగారు బొమ్మలా వున్న ఆ అమ్మాయి కళ్ళ వైపే చూస్తున్నాడాయన.

“నీ పేరు” అడిగాడాయన.

జవాబు చెప్పలేదు నిశాంత.

“మీ ఇల్లెక్కడ?”

నవ్వింది కానీ జవాబు చెప్పలేదు.

“ఏం మాటలు రావా?”

“మాటలు రావా అని అడిగితే నాకు కోపం వచ్చి నేను చెప్తాననా? చెప్పను” బుంగమూతి పెడుతూ అంది నిశాంత.

“మరెలా చెప్తావ్?”

ఒక్క క్షణం ఆలోచించింది నిశాంత.

“నేనో ప్రశ్న వేస్తాను.......మీరు జవాబు వెంటనే చెప్పాలి. మీరు వెంటనే జవాబు చెప్తే, నేను వెంటనే నా పేరు చెప్తాను. అలాగేనా?” కళ్ళు చిత్రంగా తిప్పుతూ అంది నిశాంత.

“అడుగు..........”

“If we call oranges, why don't we all bananas-yellows, or apples reds?"

ఇంగ్లీషులో అడిగింది నిశాంత.

రెండు నిమిషాలు, మూడు నిమిషాలు, ఐదు నిమిషాలు..........

“సిక్స్ ఫార్టీ ఫైవ్ అయింది. మీరెళ్ళిపోతారుగదా...........మీరెళ్ళండి.

రేపు కలిసినప్పుడు చెప్పండి” ఇసకమీద నుంచి లేస్తూ అంది నిశాంత.

“రేపటివరకూ ఎందుకు......ఒక గంటలో చెప్పనూ” నవ్వుతూ అన్నాడాయన.

“అయితే ఏదో టైమ్‌లో ఫోన్ చేస్తాను.......చెప్తారా?” పెద్ద కళ్ళను మరింత విశాలంగా చేసుకుంటూ అడిగింది నిశాంత.

“నా ఫోన్ నెంబర్ తెల్సా?” ఆశ్చర్యంగా అడిగాయన.

”తెల్సుకుంటాను......అరగంట చాలు” ధీమాగా అంది నిశాంత.

“ఎలా?” సూటిగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ అడిగాడాయన.

“ఫోన్లో మీతో మాట్లాడినప్పుడు చెప్తాను” ముందుకు పరిగెత్తింది నిశాంత

“ఎన్ని గంటలకు ఫోన్ చేస్తావ్?” బిగ్గరగా అరిచాడాయన.

“నో టైమ్ బార్...........” కేకేసి చెప్పింది తల తిప్పకుండానే.

మరో పదిహేను నిమిషాల తర్వాత ఇస్కాన్ కృష్ణదేవాలయం వెనక పార్క్ చేసి వున్న మారుతీ కారు దగ్గరకొచ్చింది.

కారు డ్రైవింగ్ సీట్లో ఎలిజబెత్ కూర్చుని వుంది. నిశాంత కారు ఎక్కగానే కారు స్టార్టయ్యింది.

“ఆయన నీతో ఏం మాట్లాడాడు?” అడిగింది ఎలిజబెత్.

చెప్పింది నిశాంత.

ఆయనెదురుగా రెండ్రోజులు జాగింగ్ చేయడం, ఆయన్ని చూసినవ్వడం, మూడో రోజు తనెవరో ఏంటో తెలియనివ్వకుండా మాట్లాడమనడం అంతా గమ్మత్తుగా వుంది నిశాంతకు.

“అసలేంటి ఇదంతా? ఇంతకీ ఆయనెవరు?” ఆసక్తిగా అడిగింది నిశాంత.

“ నాకే తెలీదు.....నీకేం చెప్తాను.......”

“మీక్కూడా తెలీదా?” ఆశ్చర్యపోతూ అడిగింది నిశాంత కానీ మరో గంటకే తనేం చేయాల్సింది నిశాంతకు అచ్యుతముని చెప్పేశాడు

* * * * * * * * *

హోటల్‌కి చేరిన-

దేశ్‌ముఖ్, ఎదురొచ్చాడు పి.ఎ. సుభాష్‌చంద్ర.

“వాటీజ్ టుడే ఎంగేజ్‌మెంట్స్.......” దేశ్‌ముఖ్ అడిగాడు.

డైరీని తెరిచి చెప్పడం ప్రారంభించాడు సుభాష్‌చంద్ర.

“టెన్‌థర్టీకి మహారాష్ట్ర గవర్నర్‌తో మీటింగ్.”

“కేన్సిల్ ఇట్...........” ఏమాత్రం గేప్ యివ్వకుండా చెప్పాడి ఆయన.

“లెవెన్ ఫార్టీకి... స్టాక్ బ్రోకర్ హర్షద్ మెహతాతో మీటింగ్.”

"కేన్సిల్ ఇట్ ......నెక్ట్స్........"

"త్రీ థర్టీకి.......జి.టి.వి పీపుల్.......మిమ్మల్ని యింటర్వ్యూ చేస్తారుసర్."

"కేన్సిల్ ఇట్......"

"ఫైవో క్లాక్‌కి........" చెప్పబోయాడు సుభాష్‌చంద్ర.

"కేన్సిల్ ఆల్ టుడే సే ఎంగేజ్‌మెంట్స్ ........ఐవాంట్ టు టేక్ రెస్ట్ టుడే........ఆఫీస్‌కి, నాకేవైనా పర్సనల్ ఫోన్స్ వస్తే, హోటల్‌కి డైవర్స్ చెయ్యండి. ఒ.కే....." చెప్పేసి ముందు కెళ్ళి పోయాడు ఆయన.

మరబొమ్మలా నిలబడిపోయాడు సుభాషచంద్ర.

* * * * * * *

హోటల్ సూట్లో కూర్చున్న కృపానంద దేశ్‌ముఖ్ సముద్రపు ఒడ్డున కన్పించిన అమ్మాయి, ఆ అమ్మాయి చెప్పిన మాటలే గుర్తుకొస్తున్నాయి.

పదహారు, ఇరవైఏళ్ళ మధ్యనున్న ఆ అమ్మాయి ఐక్యూ గురించి ఆలోచిస్తున్నాడు ఆయన.

ఎలా కనుక్కుంటుందో చూద్దాం.........

అదే సమయంలో ఆ అమ్మాయి వేసిన ప్రశ్న జ్ఞాపకానికొచ్చింది.

ఇఫ్ ఉయ్ కాల్ ఆరెంజస్, అరెంజస్, వైడోంట్ ఉయ్ కాల్ బనానస్ ఎల్లోస్, ఆల్ ఎపిల్స్ రెడ్?

అవును.......నిజమే .......ఎందుకు పిలవకూడదు?

ఆయన రకరకాలుగా ఆలోచిస్తున్నాడు ఎక్కడా జవాబు దొరకడం లేదు.

సెకెండ్లు, నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా మారుతున్నాయి.

* * * * * * * * *

తన బెడ్‌రూమ్‌లో కూర్చున్న నిశాంత పరిస్థితి కూడా అలాగే వుంది.

ఎవరాయన? ఆయన గురించి తెలుసుకోవడం ఎలా? క్లూ కోసం వెతుకుతోంది.

ముఫ్పై నిమిషాలు.....నలభై నిమిషాలు గడిచాయి.

ఆయన అడ్రస్ సంపాదించడానికి ఆధారాలు .......నెంబర్ వన్........మారుతీ జిప్సీ వ్యాన్ .......నెంబర్ చూడలేదు కాబట్టి పనికిరాదు.

నెంబర్ టూ......స్పోర్ట్స్ షూస్......జాకింగ్ డ్రెస్.........నో.........హైలీ ఇంపాజబుల్........

నెంబర్ త్రీ.......సెక్యూరిటీ గార్డ్స్........వాళ్ళలో ఎవర్నీ తను గుర్తు పట్టలేదు.........

నెంబర్ ఫోర్ .......రేబాన్ గ్లాసెస్.........

కరెక్ట్........రేబాన్ గ్లాసెస్........

ఆ ఐడియా రాగానే నిశాంత......టెలిఫోన్ డైరెక్టరీని  అందుకుంది. పుష్ బటన్ టెలిఫోన్ వడిలో పెట్టుకుంది.

స్పెషల్ ఆర్మ్‌డ్, సెక్యూరిటీ వుందంటే,  ఆ వ్య క్తి వి.వి.ఐ,పీ అయ్యుండాలి అలాంటి వ్య క్తి ధరించే గ్లాసెస్.......కాస్ట్‌లీగానే వుంటాయి.

సో..........హుషరుగా పేజీలు తిప్పుతోంది నిశాంత.

టెలిఫోన్ డైరక్టరీలో, ఆప్టికల్స్ సెక్ష న్లో చూడడం ప్రారంభించింది.

రేబాన్ గ్లాసెస్........

పేరు కనబడగానే కళ్ళు మెరిశాయి నిశాంతకు.  దాదాపు పది షోరుమ్స్ వున్నాయి.

ఒక్కొక్క నెంబర్ డయల్ చేయడం ప్రారంభించింది.

“మీ రేబాన్ గ్లాసెస్ వాడే వివిఐ,పీ  కస్టమర్స్ గురించి చెప్ప గలరా?”

“ఎవరు మీరు........”

“ప్రెస్ .......ఓ స్పెషల్ ఆర్టికల్‌కోసం ఆర్టికల్‌లో మిమ్మల్ని కూడాకోట్ చేస్తాం” మొదట కరకుగా అడిగిన వ్య క్తి ఆ మాటకు మెత్తబడ్డాడు.

“సినిమా స్టార్స్...... చాలామంది వాడతారు.  క్రికెట్ స్టార్స్..........ఎవరని చెప్పమంటారు? మీరు అందరి పేర్లూ రాసేసుకోండి” సలహా యిచ్చిఫోన్ పెట్టేశాడు ఆ వ్య క్తి.

ఇంకో నెంబర్‌కి డయల్ చేసింది.

వింత వింత ప్రశ్నలు, వింత వింత జవాబులు.

ఇంకా రెండు షోరూమ్‌లే వున్నాయి. నిశాంత మనసులో కంగారుగా వుంది.

నో.........నో.....ఐకెన్ ట్రేస్ హిమ్ ఐ షుడ్ ట్రేస్ హిమ్.....అనుకుంది.

ఈసారి ఫోన్ రిసీవ్ చేసుకున్న వ్య క్తి లేడి,

ఎందుకో చెప్పి, తనకేం కావాలో అడిగింది నిశాంత.

“వి.వి.ఐ.పీ........కస్టమర్లా? ఒన్ మినిట్........”

టెన్షన్‌గా వుంది.  నిశాంతకు ఆ ఒక్క నిమిషం గడిచింది.

“షాపుకొచ్చి తీసుకున్న వి.వి.ఐ పీ పేర్లయితే చెప్పగలన”

“ప్లీజ్! చెప్పండి.........”

“బాల్‌థాకర్, అనిల్ అంబానీ, సన్నీడయోల్, డింపుల్‌కపాడియా, షబనా ఆజ్మీ, కృపానంద దేశ్‌ముఖ్........ఇంతే..........”

“కృపానంద దేశ్‌ముఖ్! ఎవరాయన?”వెంటనే అడిగింది నిశాంత.

ఫోన్లోని లేడి నవ్వింది.

“ఆయన పేరే  వినలేదా మీరు? ది గ్రేట్ ఇండస్ట్రియలిస్ట్ .........కింగ్ మేకర్.”

“ఆయన వయసెంతవుంటుంది?  ఎన్నాళ్ళక్రితం గ్లాసెస్ కొన్నారు?”

అడిగింది నిశాంత.

“అరవైదాటి వుంటుంది......రెండు నెలలై వుంటుంది. .......ఆయనే స్వయంగా మా షోరూంకి వచ్చారు”

“ఆయన కార్లో వచ్చారు?”

“కాదు. మారుతీ జిప్సీజీప్..........స్వయంగా ఆయనే నడుపుకుంటూ వచ్చారు.”

టక్కున ఫోన్ పెట్టేసింది నిశాంత.

కృపానంద దేశ్‌ముఖ్!

నిశాంత పెదవుల మీదు చిరునవ్వు విరిసింది గబగబా డైరెక్టరీ పేజీలు తిప్పుతోంది.

ఎందుకో వంటికీద చిరుచెమటలు పట్టేశాయి.

కృపానంద దేశ్‌ముఖ్......పేరు కెదురుగా 2425246 ఫోన్ నెంబర్- బటన్స్ పుష్ చేయడం ప్రారంభించింది.

* * * * * * * *

గ్లాస్ టీపాయ్ మీదున్న కార్డ్‌లెస్ టెలిఫోన్......బర్రమని శబ్దం చేయడంతో అటూ యిటూ పచార్లూ చేస్తున్న-

దేశ్‌ముఖ్ గబుక్కున ఫోన్ అందుకున్నాడు.

“హలో........”

ఫోన్‌లో వెంటనే మాట వినబడలేదు నవ్వు వినబడింది.

ఆ నవ్వు ఎవరిదో గుర్తు పట్టడానికి క్షణకాలం కూడా పట్టలేదు ఆయనకి.

“వాటే ఇంటెలిజెంట్ గర్ల్ షీ ఈజ్........” మెచ్చుకోకుండా వుండలేకపోయాడతను

“చూశారా........మిష్టర్ దేశ్‌ముఖ్! మీరు దొరికిపోయారు.”

“కంగ్రాచ్యులేషన్స్ ........ఎలా పట్టుకున్నావ్?”ఆయనకి నిజంగా చాలా ఆశ్చర్యంగా వుంది.

“దిసీజ్ కాల్డ్ బ్రెయిన్ గేమ్ సర్.” హుషారుగా అంది నిశాంత.

“ఇప్పటికైనా నీ పేరు చెప్తావా?” అడిగాడు ఆయన.

“గెలిచింది నేనే ఓడిపోయింది మీరు..........మీరే కనుక్కోవాలి......... కనుక్కోగలరా?” కవ్వింపుగా అడిగింది నిశాంత.

ఒక క్షణం ఆలోచనలో పడ్డాడు ఆయన.

“ఓ. కె. బీ రెడీ.......నువ్వెక్కడున్నావో పట్టుకుంటాను. నీ దగ్గరకొచ్చి, నీ పేరు చెప్తాను.......చెప్తే నాకేమిస్తావు?”

థ్రిల్‌గా వుంది ఆయనకి.

“మీరు నన్ను ట్రేస్ చేసిన తర్వాత కదా.... థాంక్స్ ఫర్ ..........”టక్కున మళ్ళీ ఫోన్ పెట్టేసింది

నిశాంత.

మనసులో నవ్వుకున్నాడు ఆయన. వెంటనే ఆపరేటర్‌కి ఫోన్ చేశాడు.

తనకు ఏ నెంబర్ నుంచి ఫోన్ వచ్చిందో తెల్సుకోమని.

"పూర్ బేబీ! నువ్వు నన్ను తెల్సుకోవడం కష్టం.....నిన్ను నేను తెల్సుకోవడం ఇట్స్ టూ ఇజీ ఫర్ మీ......."

ఆపరేటర్ దగ్గర్నించి వచ్చే ఫోన్‌కాల్ కోసం ఎదురుచూస్తున్నాడు ఆయన.

* * * * * * * * * * * *

దేశ్‌ముఖ్‌తో మాట్లాడి రిసీవర్ని క్రెడిల్ మీద వుంచిన నిశాంత అడుగుల చప్పుడికి తలెత్తి చూసింది.